

అడెల్లిలో పూజలు చేస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



సోన్: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

# వైభవంగా గంగనీళ్ల జాతర

- గోదావరిలో అమ్మవారి అభరణాలకు అభిషేకం
- ఊరూరా మంగళ హారతులతో మహిళల పూజలు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 22: సారంగపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయాన్ని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఏటా గంగనీళ్ల జాతర వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి కాలి నడకన వెళ్లి, నగలు శుద్ధి చేసుకుని వస్తారని తెలిపారు. గంగనీళ్ల జాతర ముగింపు సందర్భంగా వచ్చిన భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

దిలావర్‌పూర్, అక్టోబర్ 22: అడెల్లి పోచమ్మ గంగానీళ్ల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండంలోని సాంగ్వీ గ్రామ పరసర ప్రాంతంలో ఉన్న గోదావరిలో అడెల్లి పోచమ్మ అమ్మవారి నగలకు అభిషేకం నిర్వహించారు. అక్కడే గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అమ్మవారి నగలతో ప్రారంభమైన శోభాయాత్ర కంజర్, బన్సపల్లి, దిలావర్‌పూర్, మాడెగాం, గ్రామాల మీదుగా కొనసాగింది. దిలావర్‌పూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి స్వాగతం పలికారు. గ్రామస్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శోభాయాత్రలో యువకులు, శివసత్తులు నృత్యాలు చేశారు. నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

సోన్, అక్టోబర్ 22: సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో ఆదివారం గంగనీళ్ల జాతర ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం గిన్నూర్ గ్రామానికి చెందిన పోచమ్మ తల్లి ఆభరణాలకు శనివారం సాయంత్రం గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆదివారం ఉదయం సోన్ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆభరణాలను శుద్ధి చేశారు. అనంతరం పాదయాత్రగా గ్రామానికి చేరుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వీడీసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

కుంటాల,అక్టోబర్, 22: దిలావర్‌పూర్‌లో ప్రారంభమైన గంగనీళ్ల జాతర ఆదివారం కుంటాల మండల కేంద్రానికి చేరుకుంది. వీరికి గ్రామస్తులు భక్తులు ఘన స్వాగతం పలికారు. గోదావరి నది నీళ్లతో కుంటాలలోని గజ్జలమ్మ ముత్యాలమ్మ, మహాలక్ష్మి నగలను శుద్ధి చేసి విగ్రహాలను గంగనీటితో అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులకు 'పోడు' పట్టాలు

- ఇప్పటికే అర్హులైన ఆదివాసులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం

మంచిర్యాల, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పోడునే నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్న తమకు ఆ భూములపై హక్కులు కల్పించాలనే గిరిజన, ఆదివాసుల చిరకాల స్వప్నాన్ని తెలంగాణ సర్కారు సాకారం చేసింది. దశాబ్దాలపాటు ఎన్ని పోరాటాలు చేసినా, ఎన్ని ఉద్యమాలు చేసినా గత పాలకులు పట్టించుకోలేదు. భూమిపై హక్కులు కావాలి అన్న రైతుల చేతికి సంకెళ్లు వేయించినయ్. మక్కిలు ఇరగగొట్టి జైళ్లలో కూర్చోబెట్టినయ్. పోడు రైతుల కష్టాలు ఎరిగిన సీఎం కేసీఆర్ సారు. గిరిజన, ఆదివాసులకు పోడు భూములపై హక్కులు కల్పించారు. జల్, జంగల్, జమీన్ నినాదం ఇచ్చిన ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీమ్ జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా పోడు పెట్టాలు పంపిణీ చేసి చూపించారు. అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేయడంతోపాటు పట్టాలు పొందిన పోడు రైతులకు రైతుబంధు కూడా ఇచ్చిండు. ఇప్పుడు దశాబ్దాలుగా పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాడు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చిండు. దీనిపై పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మనసున్న కేసీఆర్ మా మనసులో ఉన్న ఆశను తెలుసుకొని పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం గొప్ప విషయం అని వెయినోళ్ల పొగుడుతున్నారు. పట్టాలు రావాలంటే మరోసారి బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని స్పష్టం చేస్తున్నారు.

**పట్టాలు అందుకున్న రైతుల వివరాలు**

| జిల్లా | రైతులు | ఎకరాలు |
|---|---|---|
| నిర్మల్ | 5,182 | 1,40,054 |
| మంచిర్యాల | 2,403 | 5024 |
| ఆసిఫాబాద్ | 11,753 | 47,130 |
| ఆదిలాబాద్ | 12,222 | 31,683 |

## భూమికి అన్ని హక్కులు వస్తాయి



దస్తురాబాద్,అక్టోబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలను పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. నాకు రెండెకరాల పోడు భూమి ఉంది. దాదాపు పదేళ్ల నుంచి పోడు భూమిలో వరి పంట సాగు చేస్తున్నా. భూమి ఉండి పట్టా లేక పోవడంతో పంట చేతికి వచ్చాక అమ్ముకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నాం. పోడు పట్టాలు గిరిజనేతరులకు అందజేస్తే అన్ని ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. సాగు భూమిపై నాకు సర్వహక్కులు వస్తాయి. పట్టాలు లేక రైతు బంధు, రైతు బీమా పథకాలను నష్టపోతున్నాం. గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తే రైతు బంధు, రైతు బీమా పథకాలకు అర్హులం అవుతాం. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టి చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు.

-కుదురుపాక అంజయ్య, బుట్టాపూర్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## మహాగౌరి రూపంలో అమ్మవారు

బాసర, అక్టోబరు 22: బాసరలో వైభవంగా జరుగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సరస్వతీ అమ్మవారు మహాగౌరి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం అమ్మవారికి ఆలయ అర్చకులు చక్కెర పొంగలి నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని తమ మొక్కులు చెల్లించారు. ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. అమ్మవారిని ఆదివారం నిర్మల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సాయి రమాదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఉదయం బాసర చేరుకున్న వారికి ఆలయాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను కండువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు.

## తనిఖీల్లో నగదు పట్టివేత

భైంసాటౌన్, అక్టోబర్, 22: మండలంలోని మాంజ్రి గ్రామం వద్ద శనివారం రాత్రి వాహన తనిఖీలు చేస్తున్న సందర్భంగా నగదు పట్టుబడింది. భైంసా నుంచి బొలెరో వాహనంలో మాంజ్రి వైపు వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన రవి దగ్గర రూ.1,73,500 స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సోన్, అక్టోబర్ 22: సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి చెందిన నగేశ్ (19) కడ్తాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోన్ ఎస్ఐ సంతోషం రవీందర్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఆర్మూర్ పోశెట్టి, భోజవ్వ దంపతుల కొడుకు నగేశ్ నిర్మల్‌కు ఆదివారం పని నిమిత్తం తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో కడ్తాల్ వద్ద ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కంటైనర్ ఢీకొంది. దీంతో నగేశ్ తలకు తీవ్ర గాయలు కాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లి భోజవ్వ ఘటనా స్థలానికి చేరుకొని రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. నగేశ్ చిన్నతనంలోనే తండ్రి చనిపోగా, తల్లికి అండగా ఉండే సమయంలో నగేశ్ మృతి చెందడం విషాదాన్ని మిగిల్చింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# ప్రజాక్షేత్రంలో ఆటోడ్రైవర్లే కీలకం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 22 : ప్రజా క్షేత్రంలో ఆటో డ్రైవర్లు కీలకమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు నయీం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆటో డ్రైవర్లు పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే స్వయంగా ఆటో నడిపి వారిని ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ అమలు చేసిన పథకాలు, మానిఫెస్టోను వివరించారు. బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణ ను చూసి బీజేపీ, కాంగ్రెస్ నేతలు ప్రచారం చేయడానికే జంకుతున్నారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని, కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, పట్టణ కార్యదర్శి అష్రఫ్, ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ, దాసరి రమేశ్, సలీం పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్ గూటికి చేరారు. పట్టణంలోని కుమార్ పేట్‌కు చెందిన సోమ ప్రశాంత్, సోమ తిరుపతికి ఎమ్మెల్యే జోగు రామన్న బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారితోపాటు మరో 200 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూపారాణి, అందే శ్రీదేవి, ఓరగంటి రఘు, ప్రశాంత్, తిరుపతి, నవీన్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జోగు రామన్న

### శారదా మాతకు ఎమ్మెల్యే పూజలు

ఆదిలాబాద్‌లోని మున్నూరుకాపు సంఘం భవనంలో నిర్వహించిన నవరాత్రోత్సవాల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. శారదా మాతకు మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారుఅనంతరం బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, తదితరులున్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే సుభిక్ష పాలన

నార్నూర్, అక్టోబర్22: సీఎం కేసీఆర్‌తోనే సుభిక్ష పాలన సాధ్యమవుతుందని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జన్దాన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ గోడాం నగేశ్ అన్నారు. నార్నూర్ మండలంలోని దుప్పాపూర్ గ్రామంలోని బుద్ధవిహార్ ప్రాగంణంలో ఉమ్మడి మండలంలోని పార్టీ శ్రేణులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి ఘన స్వాగతం పలికారు. గౌతమబుద్ధుడికి పూజలు చేసి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపునకు కృషి చేయాలని అందరూ కోరారు. నియోజక వర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. ఎంపీపీ కనక మోతుబాయి, సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్,బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు మెస్రం హన్మంత్‌రావ్, పుసం బాదిరావ్, గాదిగూడ వైస్ ఎంపీపీ మర్సివనే యోగేశ్, మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబాపుష్కర్,మాజీ ఎంపీపీ మీరబాయి, ఇంద్రవెల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, ఆడే సురేశ్, యుర్వేత రూప్‌దేవ్, కొడప జాకు, తదితరులున్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యేఆత్రం సక్కు, జడ్పీ చైర్మన్‌రాథోడ్ జనార్దన్, అభ్యర్థి కోవలక్ష్మి,మాజీ ఎంపీ నగేశ